ఉద్యమ తల్లే మాతల్లి..

- హస్తం గుర్తు తల్లిని ఆమోదించం
- మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్
- జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకుల క్షీరాభిషేకం



జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్

నిజామాబాద్ అర్బన్/ డిచ్‌పల్లి/ ఇందల్వాయి: ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదని మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపుమార్చి ప్రతిష్ఠించడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విగ్రహాలు మారుస్తారా అని ప్రశ్నించారు. ఉద్యమ సమయాల్లో ఊరూరా తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేశామని ఎవరూ అభ్యంతరం చెప్పలేదని అన్నారు. అనంతరం మేయర్ నీతుకిరణ్ మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను మాయం చేయడం తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడికి పరాకాష్ట అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వానికి చిహ్నాలు అయిన బతుకమ్మను, బతుకమ్మ చీరలను, బతుకమ్మ ఆటపాటలను చెరిపివేయడం సరైంది కాదన్నారు.



డిచ్‌పల్లిలో పాలాభిషేకం చేస్తున్న బాజిరెడ్డి జగన్

సమావేశంలో జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండల కేంద్రంలో ధర్పల్లి మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో శక్కరికొండ కృష్ణ, చింత మహేశ్, లక్ష్మీనర్సయ్య, ఒడ్డెం నర్సయ్య, పద్మారావు, మొచ్చ శ్రీను, రాజు, అంజయ్య, లింగం, నయీమ్, నడిపన్న, మహిపాల్, దీకొండ శ్రీను, గీత, బుచ్చమ్మ, సుదామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇందల్వాయి మండలం గన్నారంలో..

ఇందల్వాయి మండలంలోని గన్నారంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. మాజీ ఎంపీపీ రమేశ్ నాయక్, అంజయ్య, పాశం కుమార్, దాసు, రఘు శ్రీనివాస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలి



మాట్లాడుతున్న దండి వెంకట్

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్మికులను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎల్‌టీయూ నేత దండి వెంకట్ అన్నారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోడంతో సమీపంలోని మున్సిపల్ పార్కులో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో పారిశుధ్య కార్మికులు తెల్లవారుజామున నుంచి మధ్యాహ్నం వరకు విధులు నిర్వహిస్తున్నారని వారిపై అధికారులు పనిభారం పెంచుతున్నారన్నారు. కార్మికులపై పని ఒత్తిడి పెంచేలా చేస్తున్న డిప్యూటీ కమిషనర్‌పై మండిపడ్డారు. విధులు నిర్వహిస్తున్న కార్మికులు పని ప్రదేశం నుంచి పనిచేసే ఫొటోలు సంబంధిత ఇన్‌స్పెక్టర్‌కు ఫొటోలు పెట్టాలన్న నిబంధన ఎక్కడా లేదన్నారు. నగరంలో చెత్తను సేకరించే ఆటోలకు జీపీఆర్ఎస్ పెట్టడంతో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కనీసం టీ, టిఫిన్, భోజనం చేసే సమయం కూడా వారికి దొరకడం లేదన్నారు. కార్మికులకు నెలసరి జీతాలు కూడా సరైన సమయానికి రావడం లేదన్నారు. బదిలీ వర్కర్లకు కూడా అవకాశం ఇవ్వడం లేదన్నారు. కారుణ్య నియామకాలను సైతం చేపట్టడం లేదని వాపోయారు. అనంతరం కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశబూరు. కార్యక్రమంలో నాయకులు సబ్బని లత, మేకల రాజేందర్, గంగాశంకర్, రాహుల్, మురళి, శ్రీశైలం, విశ్వనాథ్, లక్ష్మణ్, వినోద్, ఆశబాయి, మోహన్ గౌడ్, మహదేవ్ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్



మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి

నిజామాబాద్ అర్బన్: రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో నిబంధనలు అతిక్రమించిన ఏ కళాశాలపై అయినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ అన్నారు. మంగళవారం వినాయక్‌నగర్‌లో ఉన్న ఎస్ఆర్ ప్రైవేట్ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల ఆవరణతో పాటు, తరగతి గదులను, ప్రయోగశాలలను పరిశీలించారు. కళాశాలలో నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ల నిర్వహణ, పాలనాపరమైన అనుమతులు, పరీక్ష, ఫీజుల వసూలు, ఇతర అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్, సిబ్బంది, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సూచించిన మేరకు ప్రణాళిక బద్ధగా నిర్వహణ జరగాలని ఆదేశించారు. ఏ విధమైన నిర్వహణ లోపాలున్న శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు.

చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధ చూపాలి

- సీఎం కప్ మండల స్థాయి టోర్నమెంట్‌లో అధికారులు



ధర్పల్లిలో పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు



డిచ్‌పల్లిలో క్రీడాకారులతో సీఐ మల్లేశ్

డిచ్‌పల్లి/ ధర్పల్లి/ సిరికొండ/ నిజామాబాద్‌రూరల్/ జక్రాన్‌పల్లి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడాపోటీలపై శ్రద్ధ చూపాలని పలువురు అధికారులు అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాపోటీలపై శ్రద్ధ చూపాలని డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం డిచ్‌పల్లి మండలం ఖిల్లా డిచ్‌పల్లి ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడాపోటీలను వారు ప్రారంభించారు. మూడు రోజులపాట అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగా పోటీల్లో క్రీడాకారులు తలపడనున్నారు. మంగళవారం కబడ్డీ, ఖోఖో పోటీలు జరిగాయి. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఎంఈవో సుధాకర్ రెడ్డి, పీఈటీలు విద్యాసాగర్, రాము, పీడీ స్వప్న, హెచ్‌ఎం సీతయ్య, రామాలయ కమిటీ చైర్మన్ జంగం శాంతయ్య, మాజీ సర్పంచ్ బూస సుదర్శన్, వీడీసీ సభ్యులు యాదగిరి, కృష్ణారెడ్డి, లింగం, పంచాయతీ కార్యదర్శి వినయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీడీవో బాలకృష్ణ, ఎంఈవో శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను అధికారులు పరిచయం చేసుకున్నారు. సిరికొండ మండల కేంద్రంలో సీఎంకప్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్రావు, ఎంఈఓ రాములు, సిరికొండ సొసైటీ చైర్మన్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి, నాయకులు ఎర్రన్న, దేగం సాయన్న, సంతోష్, మల్లేశ్ యాదవ్, ఆసిఫ్, దిగంబర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. మోపాల్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను తహసీల్దార్ రామేశ్వరం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్, ఎంఈవో గేమ్‌సింగ్, ఎంపీవో కిరణ్ కుమార్, అధికారులు పాలొన్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీశ్‌కుమార్, ఎంఈవో శ్రీనివాస్, ఎస్సై తిరుపతి, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.



సిరికొండలో..



మోపాల్‌లో..



జక్రాన్‌పల్లిలో..

సిలబస్‌ను పూర్తి చేయాలి

డీఐఈవో రవికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

నిజామాబాద్ అర్బన్: ఇంటర్ సిలబస్‌ను వెంటనే పూర్తి చేసి, రివిజన్ ప్రారంభించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధ్యాపకులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలని సూచించారు. ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. 90 రోజుల ప్రణాళికను కచ్చితంగా అధ్యాపకులు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాశాల లాగిన్లలో విద్యార్థుల సమాచారం, మార్పులు, చేర్పులు చేయడానికి మరో అవకాశం ఉందని అన్నారు. కళాశాల కార్యాలయ సిబ్బంది అన్ని రిజిస్టర్‌లను పూర్తి చేసేలా ప్రిన్సిపాళ్లు లు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులకు యాంటి డ్రగ్స్ విషయంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, అలాగే విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇకపై ప్రతి కళాశాలను తనిఖీ చేస్తామన్నారు. సమావేశంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధికారులు పాల్గొన్నారు.

కేపీఎం పసుపు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సందర్శన



జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్‌లో జేఎం కేపీఎం పసుపు ఉత్పత్తిదారుల కంపెనీని రాష్ట్ర మాజీ హార్టికల్చర్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి మంగళవారం సందర్శించారు. రైతులు ఇలాంటి సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ పాట్కూరి తిరుపతిరెడ్డి, రైతులు గంగారెడ్డి, అల్లూరి దశరథ్, సుదన్, చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

నిజామాబాద్‌రూరల్: అక్రమ కట్టడాలను నిలిపివేయాలని కోరుతూ కొండూర్ గ్రామస్తులు, గ్రామ కమిటీ సభ్యులు గ్రామ కార్యదర్శికి మంగళవారం విన్నవించారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఉన్నారు.

రైతులు నారుమళ్లపై శ్రద్ధ వహించాలి

జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్



వీసీలో పాల్గొన్న అధికారులు

నిజామాబాద్ రూరల్: ప్రస్తుత సీజన్‌లో రైతులు నారుమళ్లపై శ్రద్ధ వహించాలని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గూపన్‌పల్లిలో నారుమళ్ళను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నారుమడిలో జింక్ లోపం గమనిస్తే వెంటనే 2 గ్రాముల జింక్ సల్ఫేట్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అగ్గి తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేయాలన్నారు. అనంతరం గుండారం రైతువేదికలో నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రైతులతో రుణమాఫీపై ఉన్న సందేశాలను నివృత్తి చేశారు. అనంతరం రైతులు జిల్లా వ్యవసాయాధికారిని సన్మానించారు. కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి జాదవ్ హీర, సొసైటీ చైర్మన్ శ్రీధర్, విస్తరణ అధికారులు జ్ఞానేశ్వర్, రాకేశ్, వసంత లక్ష్మి, స్వాతి, లత రైతులు పాల్గొన్నారు.

వెనకబడ్డ విద్యార్థులపై దృష్టి సారించాలి



పరీక్ష పత్రాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

రుద్రూర్: చదువులో వెనకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. పోతంగల్ మండలం తిర్మలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లు, విద్యార్థులకు నిర్వహిస్తున్న బేస్‌లైన్ పరీక్షలు, ప్రశ్నాపత్రాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో పాఠ్యపుస్తకాలు చదివించి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. చదువులో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి వారి సామర్థ్యాలను పెంచాలని సూచించారు. హెచ్‌ఎం అనిత, ఉపాధ్యాయులు ప్రశాంత్, కిరణ్ బాబు, జాన్సీ, శ్యామల తదితరులు ఉన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నిజామాబాద్ రూరల్: హైదరాబాద్‌లో ఈ నెల 13న నిర్వహించే 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడాల వెంకన్న అన్నారు. మంగళవారం మోపాల్ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం జీపీ కార్మికుల వేతనాలు పెంపుదలకై నెలల తరబడి ఇవ్వకపోవడం సిగ్గుపడే విషయమని, వెంటనే జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సాయన్న, రాజు, పోచన్న, రాజన్న, లక్ష్మణ్, కార్మికులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ధర్పల్లి: మండల కేంద్రంలోని గోసంగి కాలనీలో రెండు రోజుల క్రితం సంపంగి సాయవ్వకు చెందిన నివాసపు గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధం కావడంతో బాధిత కుటుంబాన్ని బీజేపీ మండల నాయకులు మంగళవారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో కర్క గంగారెడ్డి, మహిపాల్ యాదవ్, దాసు, మహేశ్, రాజన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,700	వెండి(కిలో)	95,000
22 క్యారెట్స్	72,612		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	50	70
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	40
జీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	35	60	ఆలుగడ్డ	35	50
బీర్నిసుకాయ	35	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	50	90
వంకాయ	10	20	బీట్‌రూట్	50	90
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	25	50
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15, 2.00,6.00,10.00
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-1.00,4.45,9.10
స్క్రీన్-3	పుష్ప-2-11.00,3.10,7.00,10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15 2.20 6.25,10.30
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-9.30,1.35, .5.40, 9.45
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10, 10.15
స్క్రీన్ -4	పుష్ప-2(తెలుగు)-9.45,1.50, 5.55, 10.20
లలితామహల్	కేసీఆర్(తెలుగు)
దేవి	పుష్ప-2(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

నియామకం



నిజామాబాద్‌నాగారం: చేనేత సమైక్య లీగల్ అడ్వయిజర్‌గా గొంట్యాల రమేశ్ మంగళవారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా చేనేత పద్మ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు కొండా రామ్‌మోహన్, రాష్ట్ర సమన్వయకర్త సిలివేరి గణేశ్ రమేశ్‌కు నియామకపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వన్నెల్‌దాస్ శ్రీనివాస్, అధికార ప్రతినిధి రాంపెల్లి బాల్‌రాజ్, నరేందర్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు పిట్ల ఎల్లన్న 34వ స్మారక సభ కరపత్రాలను పార్టీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్ మార్క్స్ మంగళవారం ఆవిష్కరించారు. ఈనెల 16న గడ్కోల్‌లో ఎల్లన్న సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు నిమ్మల భూమేశ్, గులాం హుస్సేన్, సంజీవ్, గంగాధర్, ఎల్లయ్య, గంగాధర్ పాల్గొన్నారు.



ఆలయాల్లో హుండీ ఆదాయం లెక్కింపు





నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వర ఆలయం, మాధవనగర్‌లోని సాయిబాబా ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు సమక్షంలో హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. మాధవనగర్ సాయిబాబా ఆలయంలో మూడు నెలల్లో రూ. 2,04,710 నగదు, 760 గ్రాముల వెండి ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో శ్రీరాం రవీందర్ గుప్తా తెలిపారు. నీలకంఠేశ్వర ఆలయంలో రూ. 3,05,917 నగదు, బంగారం 30 గ్రాములు, ఒక కేజీ 900 గ్రాములు వెంటి వచ్చినట్లు ఆలయ ఈవో వివరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది విష్ణు, పారాయణ మహిళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అడవులపై అవగాహన



సిరికొండ: మండలంలోని పాకాల, జినిగ్యాల గ్రామాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో అడవులపై అవగాహన సమావేశాలను మంగళవారం నిర్వహించారు. అడవులకు నిప్పు పెట్టవద్దని, చెట్లను నరకవద్దని అధికారులు గ్రామస్తులకు వివరించారు. అడవులను నరికితే కలిగే నష్టాల గురించి వివరించారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గంగారాం, సెక్షన్ ఆఫీసర్ సాయికిరణ్, బీట్ ఆఫీసర్లు హరీశ్, సరిత, సతీశ్ పాల్గొన్నారు.

బాడ్సి శేఖర్‌గౌడ్‌ను కలిసిన విపుల్ గౌడ్



నిజామాబాద్ సిటీ: జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన విపుల్‌గౌడ్‌ను కాంగ్రెస్ సీనియర్ నేత బాడ్సి శేఖర్ గౌడ్ సన్మానించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. నూతనంగా ఎన్నికైన విపుల్ గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని శేఖర్ గౌడ్ సూచించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు



నిజామాబాద్‌అర్బన్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో రిలే దీక్షలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలన్నారు. వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఉద్యోగులు దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. నిరసనలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు బానోత్ రఘురాం డిమాండ్ చేశారు. తెయూలో మంగళవారం నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యారంగాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని కోరారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, వర్సిటీల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రెహమాన్, సాయి, సంజయ్, చందు, గౌతమ్, మోక్షిత్, రవీందర్, విజయ్, భీమేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

మానవహక్కులపై అవగాహన కలిగి ఉండాలి



నిజామాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ గెంట్యాల శ్రీకాంత్ అన్నారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మస్తు నవీన్, పెంటె బాలరాజు, కస్తూరి సురేశ్, ఎంబర్ గంగాధర్, ప్రదీప్, నవీన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.